TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | మంగళవారం 14 మే 2024 | పేజీలు 3





# టార్గెట్ అనిల్?

## లిక్కర్ కేసులో దూకుడు పెంచనున్న ఈడీ

రాష్ట్రంలో పూర్తయిన లోక్‌సభ ఎన్నికలు | కవిత భర్తను విచారించనున్నట్లు సమాచారం..?

అనిల్‌కు జిల్లాలోని వివిధ సంస్థల్లో పెట్టుబడులు | ఓ విద్యాసంస్థ అధినేత కొడుకుతో కలిసి 'రియల్' బిజినెస్

ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆయనలో గుటగుట | రేపో ఎల్లుండో విచారణకు పిలిచే అవకాశం

మరోసారి కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడగించిన న్యాయస్థానం




TELANGANA CAPITAL
EXCLUSIVE

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

లిక్కర్ స్కామ్ కేసు దేశవ్యాప్తంగా ఎంత సంచలనం సృష్టించిందో అందరికి తెలిసిందే. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు అరెస్టై రెండు నెలలుగా ఆమె జైలులోనే ఉండిపోయారు. ఇప్పటికే చాలా వరకు ఆమె నుంచి సమాచారం రాబట్టిన సీఐడీ, ఈడీలు.. ఇప్పుడు ఆమె భర్త అనిల్ కుమార్‌పై ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తోంది. కొద్ది రోజుల్లోనే ఆయనను విచారణకు పిలిచే అవకాశాలు ఉన్నట్లుగా సమాచారం. లిక్కర్ స్కామ్‌లో వచ్చిన డబ్బులతో కవిత భర్త అనిల్ పలుచోట్ల భూములు కొన్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు.. హైదరాబాద్ , కరీంనగర్, జగిత్యాల జిల్లాలోనూ వివిధ విద్యాసంస్థల్లో ఆయనకు పెట్టుబడులు సైతం ఉన్నాయని సమాచారం. వీటన్నింటికి తోడు జిల్లాకు చెందిన ఓ ప్రముఖ విద్యాసంస్థ కొడుకుతో కలిసి అనిల్ 2015, 2016, 2017 సంవత్సరాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసినట్లుగానూ తెలుస్తోంది. వందలాది ఎకరాల్లో వీరి నుంచి చేతులు మారినట్లుగా సమాచారం. ఇక ఇప్పుడు అనిల్‌ను విచారణకు పిలిచేలా ఉన్నారని తెలియడంతో ఆ విద్యాసంస్థ యజమాని తనయుడిని పిలుస్తారని సమాచారం. ఈ కేసులో విద్యాసంస్థ యజమానులను విచారణ చేపడితే వాళ్లు చేసిన ఇతర దందాలు కూడా బయటికి వస్తాయనే భయంలో ఉన్నారని నిద్రలేని రాత్రులు గడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com


# టార్గెట్ అనిల్..?

లిక్కర్ కేసులో దూకుడు పెంచనున్న ఈడీ

రాష్ట్రంలో పూర్తయిన లోక్‌సభ ఎన్నికలు

కవిత భర్తను విచారించనున్నట్లు సమాచారం..?

అనిల్‌కు జిల్లాలోని వివిధ సంస్థల్లో పెట్టుబడులు

ఓ విద్యాసంస్థ అధినేత కొడుకుతో కలిసి 'రియల్' బిజినెస్

ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆయనలో గుటగుట

రేపో ఎల్లుండో విచారణకు పిలిచే అవకాశం

మరోసారి కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడగించిన న్యాయస్థానం



(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

లిక్కర్ స్కామ్ కేసు దేశవ్యాప్తంగా ఎంత సంచల నం సృష్టించిందో అందరికి తెలిసిందే. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు అరెస్టై రెండు నెలలుగా ఆమె జైలులోనే ఉండిపోయారు. ఇప్పటికే చాలా వరకు ఆమె నుంచి సమాచారం రాబట్టిన సీఐడీ, ఈడీలు.. ఇప్పుడు ఆమె భర్త అనిల్ కుమార్‌పై ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తోంది. కొద్ది రోజుల్లోనే ఆయనను విచారణకు పిలిచే అవకా శాలు ఉన్నట్లుగా సమాచారం. లిక్కర్ స్కామ్‌లో వచ్చిన డబ్బులతో కవిత భర్త అనిల్ పలుచోట్ల భూములు కొన్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు.. హైదరా బాద్, కరీంనగర్, జగిత్యాల జిల్లాలోనూ వివిధ విద్యా సంస్థల్లో ఆయనకు పెట్టుబడులు సైతం ఉన్నాయని సమాచారం. వీటన్నింటికి తోడు జిల్లాకు చెందిన ఓ ప్రముఖ విద్యాసంస్థ కొడుకుతో కలిసి అనిల్ 2015, 2016, 2017 సంవత్సరాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసినట్లుగానూ తెలుస్తోంది. వందలాది ఎకరాల్లో వీరి నుంచి చేతులు మారినట్లుగా సమాచారం. ఇక ఇప్పు డు అనిల్‌ను విచారణకు పిలిచేలా ఉన్నారని తెలియ డంతో ఆ విద్యాసంస్థ యజమాని తనయుడిని పిలుస్తా రని సమాచారం. ఈ కేసులో విద్యాసంస్థ యజమా నులను విచారణ చేపడితే వాళ్లు చేసిన ఇతర దందా లు కూడా బయటికి వస్తాయనే భయంలో ఉన్నారని నిద్రలేని రాత్రులు గడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## కేజ్రీవాల్‌కు బెయిల్.. కవితకు నో..

మార్చి 15న అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి.. జ్యుడీషియల్ ఖైదీగా తీహార్ జైలులో ఉన్న ఆమెను బ్యాడ్ లక్ వెంటాడుతూనే ఉంది. అరెస్టు నుంచి ఇప్పటివరకు బెయిల్ కోసం ట్రై చేస్తున్నా.. న్యాయస్థా నాలు ఎట్టి పరిస్థితిల్లోనూ ఒప్పుకోవడం లేదు. అదీ కాక ఇన్ని రోజులు రౌస్ ఎవెన్యూ కోర్టులో బెయిల్ కోసం పిటిషన్లు దాఖలు చేయగా.. వాయిదాల మీద వాయిదాలు పడుతూ రాగా.. చివరికి ఆ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టేసింది. ఈడీ ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ దొరకట్లేదని.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా కవితకు నిరాశే ఎదురైంది. ఈడీ, సీబీఐ కస్టడీలో ఉన్న కవిత.. ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. ఈ నెల 24న బెయిల్ పిటిషన్ మీద విచారణ చేపట్టనున్నట్టు ఢిల్లీ హైకోర్టు తెలిపింది. ఇదే క్రమంలోనే.. లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు బెయిల్ లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్.. బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించ గా ధర్మాసనం మధ్యంతర బెయిల్ మంజూరు చేసిం ది. జూన్ 1 వరకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ట్ దీపాంకర్ దత్తాల ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కవితకు మాత్రం బెయిల్ ఇచ్చేందుకు న్యాయస్థానం అంగీకరించడం లేదు.

## అనిల్‌పై ఫోకస్

లిక్కర్ స్కామ్ పూర్తిగా కవిత చేతుల మీదుగానే కొనసాగిందని ఆధారాలు ఉండడంతో ఈ కేసులో ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ ఇస్తే ఆమె సాక్ష్యులను ప్రభావితం చేసే అవకా శం ఉందని కోర్టుకు చెప్తున్నారు. అధికారుల వాదనను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం.. కవితకు బెయి ల్‌ను తిరస్కరిస్తూ వస్తోంది. దాంతో ఇప్పుడు సీఐడీ, ఈడీ ఆమె భర్త అనిల్‌పై ఫోకస్ చేసినట్లుగా తెలుస్తోం ది. ఆమె తెచ్చిన డబ్బులను ఆమె భర్త అనిల్.. వివిధ విద్యా, వ్యాపార సంస్థల్లో పెట్టినట్లుగా వారికి సమాచా రం దొరికినట్లు తెలిసింది. అందుకే.. మనీలాండరింగ్ కేసు కింద అతన్ని విచారించి.. డబ్బుల లెక్కలు తీ సేందుకు రెడీ అయినట్లుగా తెలుస్తోంది. ఆయనను విచారిస్తే ఈ కేసులో మరిన్ని ఆధారాలు దొరికే అవ కాశాలు ఉన్నాయని వారు చెబుతున్నట్లు సమాచారం. అందుకే.. కొద్ది సమయంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసి.. విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలిసింది.

## జిల్లాకు అవినాభావ సంబంధం

కవిత భర్తది నిజామాబాద్ జిల్లా అయినప్పటికీ.. ఆయనకు కరీంనగర్ జిల్లాతోనే ఎక్కువ సంబంధాలు ఉన్నాయి. ఇక్కడే ఆయన వ్యాపారాలు విస్తరించి ఉన్నాయి. అంతేకాదు.. పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా చూసుకొని.. తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింతగా విస్తరించారనే ఆరోపణలూ ఉన్నాయి. రాష్టంలోని పలు. డిఫెన్స్ అకాడమీల్లోనూ ఆయన పెట్టుబడులు పెట్టారని సమాచారం. అంతేకాకుండా నగర పరిసరాల్లోనూ పలు భూములు ఉన్నట్లుగానూ తెలిసింది. అయితే.. ఒక్క కరీంనగర్‌లోనే కాకుండా అటు పెద్దపల్లి, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల పరిధిల్లోనూ పలు బిజినెస్‌లు ఉన్నాయని సమాచారం. ఎకరాల కొద్దీ భూములు సైతం ఉన్నాయని అక్కడి వారు చెబుతున్నారు. మొత్తంగా అటు మామ, ఇటు భార్య అధికారాన్ని అడ్డుపెట్టుకొని తన చేతివాటం ప్రదర్శించారనే టాక్ ఉంది.

## విద్యాసంస్థ అధినేతలకు తప్పని టెన్షన్

కరీంనగర్ జిల్లాలో పేరుగాంచిన విద్యాసంస్థలల యజమానులు , కొడుకుతో అనిల్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. దాంతో కొడుకుతో ఉన్న పరిచయంతో అనిల్‌కు ఆ విద్యాసంస్థ యజమానులు కూడా పలు విషయాల్లో సహకరించారని టాక్. మళ్లీ ఒకే సామాజికవర్గం కూడా కావడంతో వీరి బంధం మరింత బలపడినట్లుగానూ అంటుంటారు. అందుకే.. ఆ విద్యాసంస్థ యజమాని కొడుకుతో కలిసి బిజినెస్‌లు చేసినట్లుగా సమాచారం. కరీంనగర్‌కు దగ్గరలోని కొత్త పల్లి, తిమ్మాపూర్ , సుభాష్ నగర్ తదితర ఏరియాల్లో వీరు రియల్ బిజినెస్ చేసినట్లుగానూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ స్కామ్‌లో వచ్చిన డబ్బులతోనే ఆయన ఈ బిజినెస్‌లు చేసినట్లుగా ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. దాంతో ఇప్పుడు అధికారులు అనిల్‌ను విచారణకు పిలిస్తే ఇతర దందాలు అనుమతి లేని భూముల స్కాంలు, షాపింగ్ కాంప్లెక్స్ లు బయట పడతాయనే భయం లో ఆ విద్యాసంస్థల యజమానులు ఇప్పుడు టెన్షన్‌లో పడ్డారని సమాచారం. అందుకే.. వారి మీదకు రావద్దని ఇతర దందాలపై ప్రభావం పడుతుందా అని నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారట. అంతేకాదు.. ఇతర ఎవ్వరినీ ఈ కేసులో విచారణ కి పిలవవద్దని ఇప్పటికే ఢిల్లీ స్థాయిలోనూ పైరవీలు చేస్తున్నట్లుగా సమాచారం. మొత్తంగా తీగలాగితే డొంగ కదిలినట్లుగా ఈ కేసుకు జిల్లాతోనూ సంబంధం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక్కడ కూడా ఎంత మంది ఈ కేసులో ఇరుక్కుంటారనేది తెలియకుండా ఉంది.

## బండెక్కిన బండి.. అల్లుడితో షికార్లు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** పోలింగ్ ముగియడంతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఎట్టకేలకు రిలాక్స్ అయ్యారు. తన అల్లుడు శ్రీనిక్‌తో కలిసి బైక్ రైడ్ చేస్తూ ఐస్ క్రీమ్ పార్లర్ వెళ్లారు. ఇద్దరు కలిసి ఐస్ క్రీమ్ తింటూ సేద తీరారు. ఎండ వేడి నుంచి సేదతీరుతూ కాలక్షేపం గడిపారు. మళ్లీ తాను పార్లమెంటుకు వెళ్తానని భరోసా వ్యక్తం చేశారు.





TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com






# ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం నిఘా

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**స్ట్రాంగ్ రూమ్ ల్లో ఈవీఎంలను భద్రపరిచిన అధికారులు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే కరీంనగర్, చొప్పదండి మానకొండూర్, హుజురాబాద్ హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కళాశాలకు సోమవారం అర్ధరాత్రి వరకు చేరుకున్నాయి. పటిష్టమైన భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో అధికారులు ఈవీఎంలను తరలించారు. మంగళవారం ఉదయం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు. స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పరిశీలించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేరు వేరు స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. రూమ్ లకు సిబ్బంది తాళాలు వేసి సీల్ వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా నిరంతరం నిఘా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు రామ్మూర్తి, ఏసీపీలు సతీష్ బాబు శ్రీనివాస్ జీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, మడుపు మోహన్, ఎస్కే సిరాజ్ హుస్సేన్,, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ కృత్ఞతలు తెలిపిన వెలిచాల



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మంళవారం మీడియోలో మాట్లాడారు. తన గెలుపు కోసం అందరూ చిత్తశుద్ధితోచాలా కష్టపడి, శ్రమించి 20 రోజుల నుంచి ఇంటి పనులు కూడా మానుకుని ఈ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి పెద్ద ఎత్తున కష్టపడినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన జీవితంలో ఇంత మంది, తన కోసం నిలబడి, ప్రత్యర్థి పార్టీలతో కలబడి, తనను వెన్నంటి, గెలవాలని తాపత్రయపడి, శక్తి మేర కష్టపడి పనిచేయడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తన జీవితకాలం అందరినీ మరవను అని చెప్పారు. తన రాజకీయ జీవిత ప్రయాణంలో అందరితో మమేకమై, అందరి మధ్యలోనే ఉండి, కష్టసుఖాలలో పాలు పంచుకుని, అందరి తలలో నాలుకనై, కరీంనగర్‌లోనే ఉండి సేవలు చేస్తానని మాట ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఆది శ్రీనివాస్, పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలకు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులందరికీ థాంక్స్ చెప్పారు.



## బాలికకు సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చొప్పదండి:** గంగాధర మండలం సర్వరెడ్డిపల్లి మరిగడ్డ గ్రామంలోని తుడి గంగమ్మ శ్రీనివాస్ దంపతుల కుమార్తె సిరిచందన చిన్న వయసులోనే ఇటీవల జరిగిన హాంకాంగ్‌లో ఇంటర్నేషనల్ ఏషియన్ పవర్ లిఫ్టింగ్ గేమ్స్ 52 కేజీల విభాగం 325 కిలోల మొదటి స్థానంలో నిలిచింది. బంగారు పథకాన్ని సాధించిన సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం శాసనసభసభ్యుడు మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల మనోహర్, ముద్దం రమేష్, మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, చిలువుల రమేష్, భాస్కర్, నారాయణ, తిరుపతి, వార్డ్ సభ్యులు మహేష్, అరవింద్, మల్లేష్, గంగరాజు, షబీర్ తదితరులు పాల్గొన్నారు.

# కవితకు మరోసారి షాక్

**ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం**

**జ్యుడీషియల్ రిమాండ్ మరోసారి పొడగింపు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితకు మరోసారి కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో ఈ రోజు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవితపై ఈడీ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకోవడంపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే కేసుకు సంబంధించి 8 వేల పేజీల సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈ నెల 20 వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. కవితను ఈ సారి ఈడీ అధికారులు నేరుగా కోర్టుకు తీసుకురాకుండా వర్చువల్‌గా విచారణకు హాజరుపరిచారు. అదేవిధంగా కవిత చార్జ్‌షీట్ పరిగణలోకి తీసుకోవడంపై విచారణను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మే 20కి వాయిదా వేసింది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ, ఈడీ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 6న కొట్టివేసింది. తెలంగాణ



సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్లలో కవిత ఒక్కరని ఒకరని ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలని కవిత తరపు లాయర్లు కోర్టును కోరారు. అదేవిధంగా, మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ పొందే అర్హత ఆమెకు ఉందని బెయిల్ ఇవ్వాలని కోరారు. కానీ, దర్యాప్తు సంస్థ అధికారులు మాత్రం ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఇస్తే ఆమె సాక్ష్యులను ప్రభావితం చేస్తారని ఈ కేసులో ఆమె కీలక పాత్ర అని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు కవితకు బెయిల్‌ను తిరస్కరించింది.